

మెరిసిపోతున్న అన్నదాన భవనం

అన్నదాన, లడ్డూపోటు భవనాల ప్రారంభం నేడు

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

6లో..

విద్యుద్దీప వెలుగుల్లో లడ్డూపోటు భవనం

పండుగ సందడి

వరలక్ష్మీదేవి వ్రతాన్ని పురస్కరించుకుని జిల్లాలో సందడి మొదలైంది. మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పనమాట్‌లోని పూల మార్కెట్, కాళేశ్వర రావు మార్కెట్‌లో రద్దీ కనిపించింది. బంగారు లక్ష్మీదేవి రూపులు కొనేవారితో జ్యూవలరీ షాపులు కళకళలాడాయి.

కొత్త డివిజనులే

డివిజన్ల పెంపు ప్రాతిపదికనే ఓటర్ల జాబితా రూపకల్పన

- కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్నికల సెల్ ప్రారంభం
- 86 డివిజన్ల ప్రాతిపదికన జాబితా రూపకల్పన ప్రారంభం
- 28న కోర్టు తీర్పు ప్రకారం తదుపరి అడుగులు
- అనంతరం బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఖరారు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) ఎన్నికల సెల్‌ను ఏర్పాటు చేసింది. అడిషనల్ కమిషనర్ (జనరల్) పి.రవీంద్రరావును నోడల్ ఆఫీసర్‌గా కమిషనర్ డా.నాగలక్ష్మి నియమించారు. ఆయనకు డీసీఆర్ జి.సృజన, టీపీ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్‌ను సహ అధికారులుగా నియమించారు. నోడల్ ఆఫీసర్‌కు సహాయకులుగా మొత్తం 17 మంది ఉద్యోగులను కేటాయించారు.

కార్పొరేషన్‌లో ఏర్పాటుచేసిన ఎలక్షన్ సెల్

వీఎంసీలో ఇలా..

ప్రభుత్వ ఆదేశాల మేరకు.. జనాభా దామాషా ప్రకారం.. పెంచిన 86 డివిజన్ల ప్రాతిపదికన ఓటర్ల జాబితాల రూపకల్పనకు ఎన్నికల యంత్రాంగం శ్రీకారం చుడుతోంది. ఈ విషయాన్ని ఇప్పటికే కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఎ)కు పంపింది. తాజాగా ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర లభించిందని తెలుస్తోంది. నగరంలో ప్రస్తుతం ఉన్న 64 డివిజన్ల ప్రాతిపదికన ఇప్పటి వరకు ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికలకు సమాయత్తం కావటంతో 86 డివిజన్ల ప్రాతిపదికన ఓటర్ల

మిగతా 6లో..

మళ్లీ గ్రేటర్

స్థానిక ఎన్నికల నేపథ్యంలో తెరపైకి గ్రేటర్ విజయవాడ

విలీన పంచాయతీల జాబితా, ఇతర వివరాలు కోరిన ప్రభుత్వం

74 గ్రామాల ప్రతిపాదనలు, వాటి తీర్మానాలు పంపిన కార్పొరేషన్

ఆయా పంచాయతీలకు ఎన్నికలు నిలుపుదల చేసే అవకాశం

ఇప్పటికే గ్రేటర్‌పై పట్టుబడుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

ఇంటింటికీ టీడీపీలో కూడా ప్రజల నుంచి ప్రశ్నల వర్షం

గ్రేటర్ విజయవాడ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ ప్రభుత్వం స్పందించింది. విలీన గ్రామాల ప్రతిపాదనలను పంపాల్సిందిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ (ఎంఎయూడీ) డైరెక్టర్ సెక్రటరీ మురళీకృష్ణమూర్.. కార్పొరేషన్‌ను ఆదేశించగా, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆగస్టు 10న పంపించారు. మొత్తం 74 గ్రామాల గ్రేటర్ విలీన ప్రతిపాదిత జాబితాలు, ఆయా పంచాయతీల సానుకూలంగా చేసిన తీర్మానాలు ప్రభుత్వానికి చేరడంతో గ్రేటర్‌పై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గ్రేటర్ విజయవాడపై మళ్లీ ఆశలు నెలకొన్నాయి. విలీన పంచాయతీల ప్రతిపాదనలను, అవి చేసిన తీర్మానాలను ప్రభుత్వం కోరింది. గ్రేటర్ అంశంపై ఇటీవల అసెంబ్లీ ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే, ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో గ్రేటర్ విలీన జాబితాలో ఉన్న పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేలను తమ అంశంపైనే ఎక్కువగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో గ్రేటర్ అంశాన్ని మళ్లీ ప్రభుత్వం తెరపైకి తేవడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలు యథావిధిగా నిర్వహించినప్పటికీ పంచాయతీల ఎన్నికలకు సంబంధించి విలీన జాబితాలో ఉన్న గ్రామాల విషయంలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకునేందుకే కార్పొరేషన్ నుంచి ఈ ప్రతిపాదనలు కోరినట్లు తెలుస్తోంది.

మిగతా 6లో..

గ్రామాలు ఇవీ..

ప్రతిపాదించిన పంచాయతీల్లో కృష్ణాజిల్లాలో గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం మండలంలో 19 గ్రామాలు, ఉంగుటూరు మండలంలో 2 గ్రామాలు, విజయవాడ రూరల్ మండలంలో పరిధిలో 10 గ్రామాలు ఉన్నాయి. పెనమలూరు పరిధిలోని కంకిపాడు మండలంలో 11 గ్రామాలు, పెనమలూరు మండలంలో 8 గ్రామాలు ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో మైలవరం నియోజకవర్గ పరిధిలో జి.కొండూరు మండలంలో 2 గ్రామాలు, ఇబ్రహీంపట్నం మండలంలో 13 గ్రామాలు, విజయవాడ రూరల్ మండలంలో 8 గ్రామాలతో పాటు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో విజయవాడ అర్బన్ ప్రాంతాన్ని కొంత తొవ్వున మొత్తం 74 గ్రామాలను ప్రతిపాదించారు. నగరంలో కలిపితే మొత్తం 75 ప్రాంతాలవుతాయి.

చెవిలో పూలతో నిరసన

వినూత్నంగా జూడాల సమ్మె

జీజీహెచ్‌లో రోగుల అవస్థలు

ప్రభుత్వాసుపత్రి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (ఏపీజేయూడీఏ) చేపట్టిన నిరసన గురువారం కూడా కొనసాగింది. వినూత్నంగా చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జూడాలు మాట్లాడుతూ పది రోజులుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్చలు లేవని, సమ్మె ప్రారంభమయ్యాక మంత్రులెవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, ఇతర మంత్రులతో చర్చలకు అవకాశం కల్పించి, సమస్యను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రిప్స్ అస్సెట్స్, 6వఅంతస్తు, 3వ అంతస్తు, కెఇసి మేడపేట, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0866-2546922

సవరణ

ది. 20-08-2026 న ఈ దినపత్రికలో ప్రచురితమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB విజయవాడ బ్రాంచి, స్థిరాస్తుల అమ్మకం ప్రకటనలో ఋణగ్రహీతలు : 1) శ్రీమతి భొట్లా గణసుందరి, భర్త: వెంకట సోమశేఖర్, 2) శ్రీ భొట్లా వెంకట సోమశేఖర్, తండ్రి : నాగేశ్వరరావు గారికి చెందిన "సెక్యూర్డ్ ఆస్తి వివరములు : శ్రీమతి భొట్ల గణసుందరి, భర్త: వెంకట సోమ శేఖర్ గారి పేరట కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం నగర్-రిజిస్ట్రీ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ, గోపుపూరి గ్రామము, వార్డు నెం. 23-60 సమీపంలో, ఆర్.ఎస్.నెం. 408/6లో ఉన్న 117 చదరపు గజాలు లేదా 97.82 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం మరియు దానిపై నిర్మించబడిన జి+3 అనెక్సి భవనం ఇది ప్రతి అంతస్తులోనూ 665 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా కలిగినది. ఇది ఎన్.ఆర్.ఓ. ఇబ్రహీంపట్నం వద్ద 26.05.2008న నమోదైన రిజిస్ట్రర్ గిఫ్ట్ డీడ్ నెం. 2756/2008 దాన్లా సంక్రమించింది. **నోటిఫికేషన్ తేదీ : భూర్సు :** దాట్ గిరిజ గారి ఆస్తి **దక్షిణం :** రోడ్డు, **పడమర :** కొలుసు వీరాంజనేయులు గారి ఆస్తి, **ఉత్తరం :** శ్రీ తిరుమలరావు గారి ఆస్తి. **(గమనిక : శ్రీమతి భొట్లా గణ సుందరి గారికి చెందిన మొత్తం 117 చదరపు గజాల స్థలంలో 12 చదరపు గజాల విస్తీర్ణాన్ని శ్రీ కొలుసు వీరాంజనేయులు, తండ్రి: రామయ్య గారికి ది. 15-03-2012 నాడే రిజిస్ట్రర్ సేల్ డీడ్ నెం. 1458/2012 దాన్లా విక్రయించారు, తద్వారా ప్రస్తుతం శ్రీమతి భొట్లా గణ సుందరి గారి వద్ద మిగిలి ఉన్న విస్తీర్ణం 105 చదరపు గజాల మాత్రమే). గా చదువుకోగలరు"** మిగతా వివరములలో ఎలాంటి మార్పు లేదు.

ఈ వేలం ప్రక్రియ కేవలం **https://www.baanknet.com** అనే వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే నిర్వహించబడుతుంది. బిడ్డర్ నమోదు ప్రక్రియకు కనీసం 2 నుండి 3 పని దినాల సమయం పడుతుంది కాబట్టి, ఈ-వేలం తేదీకి ముందే బిడ్డర్ తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోగలరు.

తేదీ : 19-08-2026
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



దుర్గమ్మకు బంగారు హారం కానుక

6



ప్రకృతి ఒడిలో.. పేట సోయగం

బీఆర్టీఎస్ రోడ్డే బెటర్

మెట్రో ప్రాజెక్టుపై భూ, భవన యజమానుల ప్రతిపాదన

- ఎలూరు రోడ్డు మీదుగా వెళ్తే అనేక సంస్థలు, కంపెనీలకు నష్టం
- గన్నవరం-రామవరప్పాడు-పదవలలేవు మీదుగా బీఆర్టీఎస్‌కు మార్చండి
- పదేళ్లుగా వింటూనే ఉన్నాం.. అసలు ఈ ప్రాజెక్టు వస్తుందా?
- సాక్షియో ఇంపాక్ట్ అసెస్మెంట్ సమావేశంలో అభిప్రాయాలు



విజయవాడ సిటీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ మెట్రో ప్రాజెక్టు కారిడార్-1ను గన్నవరం నుంచి ఏలూరు రోడ్డు మీదుగా కాకుండా బీఆర్టీఎస్ రోడ్డు వైపు అలైన్‌మెంట్ మార్చాలని భూ, భవన యజమానులు ప్రతిపాదించారు. గన్నవరం నుంచి రామవరప్పాడు రింగ్ మీదుగా గుణదల, పదవలలేవు సెంటర్ నుంచి బీఆర్టీఎస్ రోడ్డు వైపునకు మళ్లిస్తే బాగుంటుందని సూచించారు. వాణిజ్య ప్రాంతాల్లో మెట్రో కారిడార్ వల్ల నష్టం ఎక్కువగా జరుగుతు ందని, ప్రత్యామ్నాయ ఆలోచనలు చేయాలని కోరారు. ఏళ్లుగా కొనసాగుతున్న వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు, ఆసుపత్రులు, ఆలయాలకు నష్టం కలగకుండా పరిరక్షించిన వారమవు తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. సాక్షియో ఇంపాక్ట్ అసెస్మెంట్ (ఎస్ఐఎ)లో భాగంగా మెట్రోరైల్ ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ పరిధిలోని భూ, భవన యజమానులతో గురువారం నంబీ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందమందికి పైగా భూ, భవన యజమానులు హాజరయ్యారు. మెట్రోరైల్ ప్రాజెక్ట్ ఎస్ఐఎ ఇన్‌చార్జి బీ.ఉదయలక్ష్మి, విజయవాడ ఆర్టీతో వెస్ట్రాల క్రీస, ఆంధ్రప్రదేశ్ మెట్రోరైల్ కార్పొరేషన్ లిమిటెడ్ డిప్యూటీ సీఈఎం జీపీ రంగారావు వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

సమావేశానికి హాజరైన భూ, భవన యజమానులు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఎస్ఐఎ ఇన్‌చార్జి ఉదయలక్ష్మి

భూ, భవన యజమానుల ప్రతిపాదనలివే..

- బెంజిసర్కిల్ సమీపంలో వందేళ్ల చరిత్ర కలిగిన ఏపీ గ్రంథాలయ సంస్థ దాతల సహాయంతో ఓ భవనాన్ని నిర్మించుకుందని, మెట్రో అలైన్‌మెంట్‌లో బాగంగా రోడ్డు నుంచి ఎక్కడో లోపల ఉన్న ఈ భవనానికి మార్కింగ్ చేశారని సంస్థ వర్గ వీక్షకుడు శివరామకృష్ణ ఆవేదనతో చెప్పారు. గ్రంథాలయం నామరూపాలైకుండా పోతున్నందునా పునరా లోపన చేయాలని అధికారులకు

మిగతా 6లో..

డామిట్.. వ్యాలెట్..

సైబర్ నేరగాళ్ల సరికొత్త వ్యూహం

- వ్యాలెట్లో అప్పుగా భారీ మోసాలు
- టాస్కులు ఇచ్చి.. డబ్బు ఆశచూపి..
- వ్యాలెట్లలో నిల్వ చూసి మోసపోతున్న యువత
- సైబర్ నేరగాళ్లు అడిగినంత అప్పుజేస్తున్న వైనం

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : జగ్గయ్యపేటకు చెందిన ఓ వ్యక్తి సిమెంట్ కర్మాగారంలో ఉద్యోగం చేసి కొద్దిరోజుల క్రితం రిజిస్టరయ్యారు. ఆయనకు సంస్థ నుంచి రావాల్సిన డబ్బు వచ్చింది. వాటిని పిక్స్‌డ్ డిపాజిట్ చేద్దామని ఇంట్లో భద్రంగా దాచారు. ఇంతలో ఆయన కుమారుడికి క్రెడిట్ రిక్రూట్‌మెంట్ పేరుతో ఓ లింక్ వచ్చింది. అప్పటివరకు ఇంట్లో ఖాళీగా ఉన్న ఆ యువకుడు దాన్ని

మిగతా 6లో..

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రిప్స్ అస్సెట్స్, 6వఅంతస్తు, 3వ అంతస్తు, కెఇసి మేడపేట, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. క్రాడల్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటర్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్) వారికి ఋణగ్రహీత: శ్రీ రెంటపల్లి జయప్రకాష్, తండ్రి: అబ్బి. వర్మకానుల శ్రీనివాసరావు, డోర్ నెం.8-33-106, పింగిపేట, విజయవాడ - 520001, ఎన్‌టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. హోమ్‌లోన్: శ్రీ రెంటపల్లి పిరోర్ బాబు, తండ్రి: అబ్.వర్మకానుల శ్రీనివాసరావు, డోర్ నెం.8-33-106, పోరోమెన్ బంగ్లా దగ్గర, పింగిపేట, విజయవాడ - 520001, ఎన్‌టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు **డిమాండ్ నోటీసు తేది.16-05-2025** ప్రకారం **తేది.16-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.37,69,785/-** (అక్షరాల మూడు వేల లక్షల అరవై తొమ్మిది వేల వంద వంద ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)+ **తేది.17.05.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి బకాయి ఉన్నదో లేనిదోయనునను మనూల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధికృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరచబడినందున బ్యాంక్ కనుగలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నదో అలానే" ఏది ఎలా వుంటే అలానే "ఎక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిలో" **తేదీ: 05-10-2026** ప్రకటించబడునని ప్రజాసాధారణమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరిస్తున్నది.

షెడ్యూల్ ఆస్తి వివరములు

ఎ-షెడ్యూల్: ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జిల్లా రెజిస్ట్రారు వారి యాలకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేరిన విజయవాడ, పాయకాపురం టీ.నెం.18/1, 19/2D, 19/2ఏ, ప్లాట్ నెం.105, 105ఏ, 105బీలో దాఖలా చ.గ.760.16ం స్థిరాస్తికి **పొదుపు : భూర్సు :** ఆ.33.0లు వెదలు గల రోడ్డు, **దక్షిణం :** ఆ.60.0ం వెదల్సు గల రోడ్డు, **పడమర :** యాకరల ఆస్తి, **ఉత్తరం :** యాకరల ఆస్తి. **యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.760.16ం లేక చ.మీ.635.925చ్చ స్థిరాస్తి స్థలంలో జాయింటు అవిభాజ్యపు స్థిరాస్తి చ.గ.38.008ం లేక చ.మీ.31.77చ్చ జాయింటు స్థలమున్నూ మరియు**

బి-షెడ్యూల్: పై ఎ-షెడ్యూల్ దాఖలా మొత్తము స్థలములో నిర్మించబడిన "ఎ.ఎస్.ఆర్. ప్లాజా" అను పేరుతో స్టిల్ట్, గ్రౌండు, ఫస్టు, సెకండు, థర్డు మరియు ఫోర్తు ఫ్లోర్లుగా నిర్మించబడిన సంబంధి థర్డు ఫ్లోరులోని ఫ్లాట్ నెం.403ను గల ఫ్లాట్ యొక్క అవిభాజ్య అస్తి రిజిస్ట్రర్డు డాక్యుమెంట్ నెం.12226/2022, తేది.12.09.2022, బెమోలోర్డ్. పడమట ప్రకారం శ్రీ రెంటపల్లి జయప్రకాష్ తండ్రి: వర్మకానుల శ్రీనివాసరావు గారికి చెందినది. **పొదుపు: భూర్సు:** కామన్ కారిడార్, **దక్షిణం :** స్టైయిర్ కేస్, **పడమర :** ఓపెన్ లు స్థ్రు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.404.
యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.900లు ప్లింతేరియా మరియు కామన్ ఏరియా గల అపార్టుమెంటు సంబంధి థర్డు ఫ్లోరు సంబంధి ఫ్లాట్ నెం.403ద దాఖలా ఫ్లాటున్నూ, చ.గ.20లు పార్కింగ్ ఏరియా సహాయమున్నూ, యావత్తు అపార్టుమెంటు పాకున్నూ యాజమాయిను కలుగుట.

రిజర్వు ధర : రూ.17,70,000/- ధరావత్తు : రూ.1,77,000/- బిడ్ పెంపుధర : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 05-10-2026, సమయం : ఉ॥ 11.00 గంలు నుండి సాయి 04.00 గంలు వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిలు అవధిమీత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:21-08-2026 నుండి 04-10-2026 వరకు ఉ॥10.00 గంలు నుండి సాయి 04.00 గంలు వరకు

ఇ-వేలం యొక్క నియమము నిబంధనలు
1) అమ్మకం యొక్క సవరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పిర్యాదులేనేవి లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇమయిల్, ఇమయిల్ ధృవీకరణ, మరియు వేలం యొక్క వివరములను మెరుదుగా వాలి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేట్ చేసకొనుటకు పర్చంచే స్థాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటుటరీ/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : అనర్హ గల బిడ్డర్లు ఇ-వేలం మ్యానేజర్‌గా PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "బిడ్‌లో" చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది ఆరుగురుకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత తొందరా జమ చేసుకోవాలని సూచించబడ్డాయని.
తేది: 20-08-2026, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయవాడ రైల్వే డివిజన్‌లో 19.9 లక్షల క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి

నాలుగు నెలల కాలానికి రూ.185.54 లక్షల ఆదా

6